పత్రికా ప్రకటన

## శాస్త్రీయ అధ్యయనంతో ముసాయిదా ప్రణాళిక ఉండాలి

## భవిష్యత్ అవసరాలపై ఎక్కువగా దృష్టి పెట్టాలి

### విఎంఆర్డిఏ పెరెస్పెక్టివ్ ప్లాస్ పై రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ

విఎంఆర్డిఏ, జనవరి 2 : విఎంఆర్డిఏ దృక్పధ ప్రణాళిక తయారుచేసేటప్పుడు అన్ని కోణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి సమగ్రాభివృద్ధికి ఉపయోగ పడేలా ముసాయిదా ప్రణాళికను తయారుచేయాలని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. విఎంఆర్డిఏ పెరెస్పెక్టివ్ ప్లాన్ పై గురువారం కలక్టరేట్ లో నిర్వహించిన స్టేక్ హోల్డర్స్ వర్క్ షాప్ నందు రాష్ట్ర ప్టణాభివృద్ధి శాఖా మంత్రి మంత్రి బొత్స సత్యనారాయణ , పర్యాటక శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ, సత్యవతి, ఇతర శాసన సభ్యులతో కలసి హాజరైనారు

తొలుత పెరెస్పెక్టివ్ ప్లాన్ పై మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు వివరించారు. అనంతరం మంత్రి బొత్స మాట్లాడుతూ రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్, ఎడ్యుకేషనల్ తదితర జోన్ల వారీగా ప్రస్తుత పరిస్తితి, భవిష్యత్తు లో జరగబోయే అభివృద్ధి వంటి అంశాల పై సమాచారాన్ని తయారు చేసి, ప్రజల ముంగిట ఉంచి, వారి అభిప్రాయాన్ని సేకరించి దానికనుగుణంగా తుది ప్రణాళికలను తయారుచేయాలన్నారు. విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా కనుక దాని ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని, ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధుల ఆలోచనలను పరిగణన లోనికి తీసుకోవాలని, ఒక వేళ ప్రణాళికల్లో వాటిని పొందుపరచలేకపోతే ఎందువల్ల పెట్టలేకపోయామో కారణాలను కూడా చెప్పేలా ఉండాలని సూచించారు. ప్రణాళికా బద్ధంగా ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడానికి 13 జిల్లాల్లోనూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జి.ఐ.ఎస్. బేస్డ్ మాప్ ద్వారా ప్రత్యేక ప్రణాళికలను తయారుచేయడం జరుగుతుందని అన్నారు.

రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్ర విభజనను దృష్టి లో పెట్టుకొని మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖ బీచ్ ఫ్రంట్ పై ఎక్కువ దృష్టి పెట్టడం వల్ల ట్రాఫిక్

ఎక్కువగా పెరుగుతోందని, ప్రత్యామ్నాయంగా ఇతర బీచ్ ల అభివృద్ధి పై కూడా దృష్టి పెట్టాలన్నారు. డా.వై.ఎస్.ఆర్.సెంట్రల్ పార్క్ లాంటి పార్కులను కూడా అభివృద్ధి చేయాలన్నారు. భోగాపురం, ఆనందపురం, సబ్బవరం, పెందుర్తి, కొత్తవలస రహదారులను అభివృద్ధి చేయాలని, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం మధ్య కొన్నెక్టివిటి ని పెంచాలని అన్నారు. అన్ని రంగాలకు ప్రత్యేక జోన్లను గుర్తించి మౌలిక వసతులను కల్పించాలని అన్నారు.

పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ, సత్యవతి మాట్లాడుతూ నగరం ద్వారా వెళ్ళే ప్రధాన రహదారులన్నీ విస్తరించాలని, రాబోయే 30 యేళ్ళలో పెరిగే జనాభా, నీటి అవసరాలు, వాహనాలను దృష్టి లో పెట్టుకొని వాటికి అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు.

వియంఆర్డిఏ ఛైర్పెర్సన్ ద్రోణమ్ రాజు శ్రీనివాస్ మాట్లాడుతూ దీర్ఘ కాలిక ప్రణాళిక అయిన దృక్పథ ప్రణాళిక లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలసీలను దృష్టి లో పెట్టుకొని చేపట్టడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర 3 జిల్లాల్లో సమావేశాలు నిర్వహించడం జరిగిందని, అందరి సలహాలను, సూచనలను స్వీకరించి మాస్టర్ ప్లాన్-2041 తయారుచేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ వినయ్ చంద్, విశాఖ దక్షిణ , తూర్పు, పశ్చిమ, చోడవరం, గాజువాక, అనకాపల్లి, యెలమంచిలి శాసన సభ్యులు వాసుపల్లి గణేశ్ కుమార్, రామకృష్ణ బాబు, గణబాబు, కరణం ధర్మ శ్రీ, తిప్పల నాగిరెడ్డి, గుడివాడ అమర్నాథ్, యు.వి.వెంకట రమణమూర్తి రాజు , జీవీఎంసీ కమిషనర్ సృజన, వియంఆర్డిఏ అధికారులు హాజరైనారు.

జారీ: పి. ఆర్.ఓ, వియంఆర్డిఏ